AP 4PG 12 03 2025 wednesday qxp_Layout 1 12-03-2025 07:21 AM Page 2



# తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి



యాడికి, మార్చి 11 (అనంత ప్రభ)

తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ సిబ్బందికి ఇవ్వాలని యాడికి మండల ఈ ఓఆర్ డి శశికళ తెలిపారు. యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మార్కే రామలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ చెత్తను రోడ్ల పక్కన కాలవలో వేయకుండా ఇంటి వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి ఇవ్వాలని, తద్వారా పరిసరాలతో పాటు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంటుందని తెలియజేస్తూ, చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి సేంద్రియ ఎరువులు తయారీ చేయవచ్చని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కే రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మాజీ ఎంపీటీసీని పరామర్శించిన జెసి ప్రభాకర్ రెడ్డి



యాడికి, మార్చి 11 (అనంత ప్రభ)

రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదినారాయణ ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించారు, పరామర్శించిన వారిలో రవీంద్రారెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, బొట్టు శేఖర్, పెయింటర్ విజయ్, చిట్టెం చంద్రశేఖర్ రెడ్డి తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల సర్వసభ్య సమావేశం




శింగనమల, మార్చి 11 (అనంత ప్రభ)

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం.మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి తాసిల్దార్ బ్రహ్మయ్య ఎంపీడీవో భాస్కర్ లు హాజరయ్యారు, ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు హాజరై వారి సమస్యలను వినిపించారు, అధికారులు వారి శాఖల నివేదికలను చదివి వినిపించారు, కావలసిన సర్వసభ్య సమావేశం కోరం లేక మొదలయ్యింది, గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు, అధికారుల స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు,

# పేషెంట్లకు మరియు గర్భవతులకు భోజనం ఏర్పాటు



శింగనమల, మార్చి 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండల కేంద్రంలో

శింగనమల బిలివర్ ఈస్టన్ చర్చ్ పాస్టర్ మరియు సంఘ సభ్యులు అంతా కలిసి శింగనమల గవర్నమెంట్ హాస్పిటల్ లో వచ్చిన పేషెంట్లకు మరియు ప్రత్యేకంగా గర్భవతులకు భోజనం ఏర్పాటు చేయడానికి దేవుడు సహాయం చేశాడు ప్రార్థించి మరియు కష్టపడి పని చేసిన పాల్గొన్న ప్రతి ఒక్కరికి వందనములు దేవుడు అందర్నీ దీవించును గాక ఆమెన్ గాడ్ బ్లెస్స్ యు

# ఆంజనేయ వాహనంపై శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



యాడికి, మార్చి 11(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆంజనేయస్వామి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం వేకువజాముననే ఆలయ ప్రధాన అర్చకులు హరి స్వామి, స్వామివారి మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రాత్రి శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ఆంజనేయ స్వామి వాహనంపై ఏర్పాటుచేసి ప్రత్యేక పూజల అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు



ధర్మవరం, మార్చి11 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మే నెల రెండవ వారం నిర్వహించబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను నిర్వహణ ఏర్పాట్లను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అడ్హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ఆలయ అర్చకులు, సిబ్బంది హరీష్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి పేరిటన అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఆవరణం లోని గదులను వారు పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు, పౌర్ణమి గరుడ సేవలకు, ఇతరత్రా హిందువుల ముఖ్యమైన పండుగలకు ఉపయోగించే రథము, ఉత్సవ విగ్రహాలు, ఊరేగింపుకు వినియోగించే విగ్రహాలు తదితర వాటిని వారు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు సంతృప్తికరంగా జరుగుతున్నట్లు వారు ప్రకటించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుటకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు తమ వంతుగా కూడా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయంలో జరుగుతున్న పెయింటింగ్ పనులు, శుభ్రత పనులను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల వేడుకలు అడ్హక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి ఆదేశాల మేరకు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. వందల సంవత్సరాల కిందట గల ఈ గుడి నేడు ధర్మవరం ప్రజలను కాపాడుతోందని తెలిపారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో మన ధర్మవరం చెన్నకేశవ స్వామి ఆలయం ఎంతో గుర్తింపు ఉంది అని తెలిపారు. బ్రహ్మోత్సవ వేడుకల ఏర్పాట్లను మరింత వేగవంతంగా పనిచేసేందుకు కృషి చేయాలని చైర్మన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, తలారి వరప్రసాద్, కొత్తపాలెం హరి, అంగజాల రాజు, జూటూర్ వెంకటేష్, బిల్లే శ్రీనివాసులు, అర్చకులు, భక్తాదులు పాల్గొన్నారు

# త్రాగునీటి సమస్య లేకుండా చూడండి



అనంతపురం, మార్చి 11 (అనంత ప్రభ)

యాడికి మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం యాడికి మండల ఎంపీడీవో సమావేశ భవనంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మండల అధికారులతో మాట్లాడుతూ యాడికి మండల అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని, వారం రోజుల్లోగా అభివృద్ధి ప్రణాళికలు రచించి ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఈ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూసే బాధ్యత మీపై ఉందని అధికారులకు సూచించారు. త్రాగునీరు, డ్రైనేజీ సమస్య, వీధి బల్బులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. వారం రోజుల తర్వాత మరొకసారి అధికారులతో సమావేశం అవుతానని ఆలోపు స్థానిక అవసరాలు గుర్తించి ప్రణాళికలు తయారు చేసి ఇవ్వాలన్నారు, నిధుల కొరత లేదని ఏ పని చేయాలో సూచిస్తే మండల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఎక్కడెక్కడ అవసరం తెలియజేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, యాడికి సర్పంచ్ పండు అనురాధ, తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, ఈఓఆర్డి శశికళ, యాడికి పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ దేవకుమార్, ఏపీఎం చంద్రశేఖర్, విద్యుత్ ఏఈ రాజారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా కర్ర సాము పోటీలు



యాడికి, మార్చి 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన గ్రామీణ క్రీడ అయినా కర్ర సాము పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న యాడికి నివాసి ఎం నాగార్జునకు 10000 రూపాయలను దాత కమలపాడు ఉపసర్పంచ్ జల్లా గంగిరెడ్డి, రెండవ బహుమతిని బి శివకుమార్ 6000 రూపాయలను దాతలు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు(2002-2003), మూడో బహుమతి ఆర్ మహేష్ కుమార్ 4000 రూపాయలను విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి అందించారు. బహుమతులు అందించిన దాతలకు ఆలయ కమిటీ వారు శాలువా మెమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన బ్రహ్మోత్సవ వేడుకలు



ఉరవకొండ, మార్చి 11 (అనంత ప్రభ)

శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు వేడుకలు 8 రోజులపాటు కన్నుల పండుగలా సాగాయి. నాలుగవ తేదీ మంగళవారం తొలి రోజు కంకణ ధారణతో మొదలై 11వ తేదీ మంగళవారం ఎనిమిదవ రోజు అశ్వ వాహనం, వసంతోత్సవ్ వేడుకలతో ముగిసాయి.

చివరి రోజు మంగళవారం శ్రీ చంద్రమౌళీశ్వరుడు తన ఇరువురు దేవేరులతో అశ్వ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.

స్వామివారిని ఇరువురు దేవేరుల ఉత్సవమూర్తులను అందంగా ముస్తాబు చేసి అశ్వ వాహనంపై ప్రతిష్టించారు. ప్రతిష్టాపన అనంతరం స్వామివారు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తుల నీరాజనాల అందుకున్నారు. స్థానిక ఎదురు బసవేశ్వర గుడి దర్శించుకొని తిరిగి మఠానికి చేరుకున్నారు.

వసంతోత్సవ వేడుకల్లో: ముగింపు వేడుకల్లో భాగంగా భక్తులు వసంతోత్సవ వేడుకలు జరుపుకున్నారు. భక్తులు ఒకరిపై ఒకరు రంగు నీళ్లు చల్లుకొని ఆనందదోలికల్లో తెలియాడారు. వసంతోత్సవ వేడుకలతో బ్రహ్మోత్సవాల వేడుకలు విజయవంతంగా ముగిసినట్లే.

- బ్రహ్మోత్సవ వేడుకలు విజయవంతానికి కృషి చేసిన అన్ని శాఖల ఉద్యోగులకు, దేవస్థాన సిబ్బందికి ముఖ్యంగా పోలీస్ శాఖ అధికారులకు సహాయ కమిషనర్ కే రాణి విడుదల చేసిన ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

# టి సి వరుణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు జనసేన తోట ఓబులేసు,యువనాయకులు రామ మోహన్



శింగనమల, మార్చి 11 (అనంత ప్రభ)

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు,ఆహుడా చైర్మన్ శ్రీ టి సి వరుణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండలం అధ్యక్షులు తోట ఓబులేసు మరియు యువ నాయకులు తోటరామమోహన్.10 సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్ కార్యకర్తగా మొదలైన అతని రాజకీయ ప్రస్థానం, పదేపదే నిరూపించుకున్న నాయకత్వ లక్షణాలు,ప్రజా సేవా ధ్యేయం,ఇవన్నీ కలిసి నేడు అహుడా చైర్మన్ స్థాయికి ఆయనను తీసుకెళ్లాయి.2019లో కళ్యాణ్ కోసం పోటీ చేసి ఓడిపోయినా వెనుకడుగు వేయలేదు.

2024 ఎన్నికల్లో అవకాశం రాకపోయినా నాయకుడి మాటకు కట్టుబడి నిలిచాడు.ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే.అభ్యర్థిని గెలిపించి, కూటమి అభ్యర్థుల కోసం విశ్వాసంతో పనిచేశాడు. స్వార్థం లేని రాజకీయ జీవితం ఎలా ఉండాలో మరోసారి చాటిచెప్పాడు.రాబోయే రోజుల్లో మరిన్ని పదవులను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తోట ఓబులేసు తెలియజేశారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కొబ్బరి చిప్పలు సేకరించి వేలం హక్కు నిర్వహణ



ఆత్మకూరు, మార్చి 11 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపునూరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు 12-03-2025 వ తేదీ బుధవారం ఉదయం 11-00 గంటలకు దేవస్థానము ఆవరణలో కొబ్బరి చిప్పలు సేకరించు కొను హక్కు వేలము నిర్వహించబడును . కావున ఆసక్తి ఉన్నవారు. ఈ వేలము లో పాల్గొనవచ్చును. 17-03-2025 సోమవారం ఉదయం 09:00 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బి బాబు తెలియజేశారు

# అప్పులు బాధ తాళలేక మహిళా రైతు ఆత్మహత్య



ఆత్మకూరు, మార్చి 11 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం మదిగుబ్బ గ్రామంలో నివసిస్తున్న బండి.కవిత వయసు 30 భర్త ఆనంద్ వయసు 35 వీరిద్దరికీ ఇద్దరు కుమారులు ఉన్నారు. మొదటి కుమారుడు బండి అశ్విన్ వయసు 7 సంవత్సరాలు రెండో కుమారుడు బండి చార్విక్ వయసు 4 సంవత్సరాలు బండి కవిత మదిగుబ్బ గ్రామంలో 6/3/2025 తేదీన కుటుంబంలోని ఆర్థిక ఇబ్బందుల వల్ల మన స్థాపానికి గురై రాత్రి 8 గంటలకు వాజ్మోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఈరోజు అనగా 10/3/2025 తేదీన తెల్లవారుజామున చికిత్స పొందుతూ తెల్లవారుజామున 5 :50 నిమిషాలకు మరణించినది.

# వైసిపి యువత పోరును విజయవంతం చేద్దాం



ఆత్మకూరు, మార్చి 11 (అనంత ప్రభ)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన సత్య సాయి జిల్లా పుట్టపర్తి వైయస్ఆర్సీపీ కార్యాలయం నుండి బుధవారం 12-03-2025 తేదీన జరిగిబోయే “యువత పోరు” కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పాల్గొంటారు. బుధవారం ఉదయం 07:30 గంటలకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన నివాసం నందు టిఫెన్ కార్యక్రమం ముగించుకుని బయలుదేరి సత్యసాయి జిల్లా పుట్టపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి“యువత పోరు” ర్యాలీ లో పెద్ద ఎత్తున యువత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని భారీ ర్యాలీగా వెళ్ళి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం సమర్పించాలి అని కోరుచున్నాము.

# రాష్ట్ర మంత్రులను కలిసిన డేగల కృష్ణమూర్తి



శింగనమల, మార్చి 11 (అనంత ప్రభ)

రాష్ట్ర మంత్రులు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎక్సైంజ్ మరియు మైనింగ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర మరియు వెనుకబడిన సచివాలయాల శాఖ మంత్రి డోలబాల వీరాంజనేయస్వామి సచివాలయంలోని వారి శాఖల కార్యాలయాలలో పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ మరియు ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 2017 -2018 సంవత్సరం సంబంధించి ఎస్ డి ఎఫ్ 30శాతం పెండింగ్ నిధులు కేటాయించాలని కేంద్రం 70 శాతం నిధులు చేసిందని గత వైసిపి ప్రభుత్వం 30% ఎస్ డి ఎఫ్ నిధులు కేటాయించకుండా పెండింగ్ లో పెట్టిందన మన ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌరవ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వినతి పత్రం సమర్పించడం అయినది